# నువ్వా..నేనా..!

(మొదటి పేజీ తరువాయి ) :

రాజకీయ పై ఎత్తులు వేస్తూ ఎమ్మిగనూరు భరీలో నిలిచేందుకు ముమ్మర ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తుంది. మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగి రెడ్డి కుమారుడు ఎమ్మిగనూరులో తమ సోంత స్వగృహం నందు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సహయ సహకారాలు అందిస్తూ ముందుకు దూసుకు పోతున్నారు. అంతేకాకుండా వై.ధరణిధర్ రెడ్డి హైదరాబాద్‌లో ఉంటే తనను నమ్ముకున్న యువతకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటూ వారికి సహయ సహకరాలు అందించి ఆదుకుంటూ మన్ననాలు పోందుతున్నారు. ఎమ్మిగనూరులో వై.రుద్రగౌడ్ పట్టణ ప్రజలకే కాకుండా తమ సోంత గ్రామం గుడికల్‌లో ఏడు వేల ఓటర్ల ఓటు బ్యాంక్ ఉండటం కూడ రుద్రగౌడ్‌కు కలిసోస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా అధికార పార్టీ నాయకులు నిర్వహించే కార్యక్రమాలకు హజరు కాకుండా స్వతహాగా కార్యక్రమాలు చేపడుతున్న తీరు పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. రుద్రగౌడ్ అంటే అందరికి తెలిసిన నాయకుడు..అందువలనే రుద్రగౌడ్ కూడ ఈ సారి ఏలాగైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

(మొదటి పేజీ తరువాయి ) :

చేస్తున్నారు. ఎమ్మిగనూరులో అప్పటి కీ.శే బివి మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేసి పట్టణాన్ని సుందరవనంగా చేసిన ఘనత అయనే దక్కుతుందని ప్రజలు ఇప్పటికి చర్చించుకుంటున్నారు. అయితే ఎమ్మిగనూరు టిడిపిలో కార్యకర్తలు, నాయకుల సమన్వయ లోపంతో ఇక్కడ టిడిపికి పెద్దఎత్తున దెబ్బ పడుతుందని పలువురు చర్చించుకోవడం జరుగుతుంది. అయితే ఎన్నికలకు చాలా సమయం ఉన్నందునా తెలుగు దేశం పార్టీకి చెందిన కోట్ల, బివి ఐక్యమత్యంతో ఉంటే టిడిపి బలపడుతుందని పలువురు హెచ్చరిస్తున్నారు. తెలుగు దేశం పార్టీకి దూరమైన కార్యకర్తలందరిని కోట్ల దగ్గరకు తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలైయ్యాయి. అయితే మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి కూడ తనవంతు కృషి చేస్తూ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ యువగళం పాదయాత్ర నుంచి ఇప్పుడిప్పుడే జోష్ పెంచాడని కార్యకర్తలు పేర్కోంటున్నారు.

**–ఎమ్మిగనూరు వైకాపా బరిలో నిలిచేదెవరో..?**

వైకాపాలో రాజకీయ ప్రస్థానవన మొదలు పెట్టిన బుట్టా రేణుకా తరువాత టిడిపిలో చేరి తన రాజకీయ జీవితాన్ని ప్రశ్నర్థకం చేసుకుంది. గత ఎన్నికల ముందు తిరిగి వైకాపాలో చేరినప్పటికి కూడ అప్పటికే ఆలస్యం అయిపోయింది. ఆమె ప్రస్తుతం వైకాపాలోనే కొనసాగుతుంది. బుట్టా రేణుక ప్రస్తుత రాజకీయ నిరుద్యోగిగా కొనసాగుతున్నారు. తాజాగా కొనసాగతున్న సమాచారం మేరకు బుట్టా రేణుకకు వైకాపా పార్టీ అధినేత బంఫర్ ఆపర్ ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. వచ్చే ఎన్నికల్లో బుట్టా రేణుకకు ఎమ్మెల్యేగా పోటీ చేయించాలని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. గతంలో రాజకీయ హేమ హేమీలందరూ కూడ కర్నూలు పార్లమెంట్ నుంచి విజయాలు సాధించిన సంగతి అందరికి తెలిసిన విషయమే. ఏ మాత్రం రాజకీయ అనుభవం లేకపోయినప్పటికి కూడ 2014 ఎన్నికల్లో కర్నూలు పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీగా విజయం సాధించిందింటే కేవలం పార్టీ అధినేత పై ఉన్న అభిమానం వల్లే అన్న విషయం అందరికి తెలిసిన విషయమే. పిలిచి మరి టికెట్ ఇస్తే బుట్టా రేణుక వైకాపాను కాదని టిడిపి లో చేరి తన గోతిని తానే తవ్వుకున్నారు. టిడిపిలోకి వెళ్లిన తరువాత గాని టిడిపి బాగోతం బయటపడలేదని తెలిసిపోయినట్లు సమాచారం. 2014లో ఎంపిగా గెలిచిన ఆమె 2019లో టిక్కెట్ లేకుండా చేశారు. దీంతో 2019 ఎన్నికల సమయంలో తిరిగి సోంత గూటికి చేరింది. అప్పటికే అభ్యర్థులను ప్రకటించడంతో బుట్టా రేణుకకు జగన్ టిక్కెట్ ఇవ్వలేక పోయారు. అయినప్పటికి కూడ ఆ ఎన్నికల్లో బుట్టా రేణుక వైసిపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేశారు. తరువాత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడ వైసిపికి అండగా నిలిచింది. అయితే వచ్చే 2024 ఎన్నికల్లో టిక్కెట్ వచ్చే అవకాశాలు లేవని చర్చించుకుంటున్న సమయంలో జగన్ బంపర్ ఆఫర్ ప్రకటించినట్లు సమాచారం. ఎమ్మిగనూరు నుంచి ఆమె ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. ప్రసుత్తం ఎమ్మిగనూరు నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవ రెడ్డి కోనసాగుతున్నారు. వయసు సహకరించకపోవడంతో ఆయన వచ్చే ఎన్నికల్లో దూరంగా ఉంటూ తన కుమారుడిని రంగంలోకి దించాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కానీ కొత్త అభ్యర్థి అయితే విజయం కష్టం అవుతుందని బావించిన జగన్ స్థానిక ఎమ్మెల్యే సహయంతో బుట్టా రేణుకను వైకాపా తరుపున పోటీ చేయించాలని చూస్తున్నట్లు సమాచారం. బుట్టా రేణుక స్వంత గ్రామం కూడ ఇదే నియోజక వర్గంలో ఉండటంతో ఆమె పోటీ చేస్తే గెలుపు ఖాయమని పార్టీ అధినేత బావిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇదే గనుక జరిగితే బుట్టా రేణుకకు ఇది బంపర్ ఆఫర్ అంటున్నారు. అయితే రాబోయే 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజక వర్గం టిక్కెట్ ఎర్రకోట కుటుంబానికా..? లేక బుట్టా రేణుకకా..? అనే చర్చ ఎమ్మిగనూరు నియోజక వర్గ ప్రజల్లో గుబులు మొదలైంది. 2019 ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం వచ్చిన బుట్టా రేణుకను నీ ప్రచారం అవసరం లేదు, నాపై ఉన్న అభిమానంతోనే ప్రజలు గెలిపిస్తారని పార్టీ అధినేతతో మాట్లాడి బుట్టా రేణుకను ప్రచారానికి ఎమ్మిగనూరుకు రానివ్వకుండా అడ్డుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మరి ఏకంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తే ఏలా సహకరిస్తాడని వైకాపా నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. మరి ఎంపీగా పోటీ చేసిన ఆమె ఎమ్మెల్యేగా పోటీ చేసి ఏలాంటి ఫలితం అందుకుంటుందో వేచి చూడాల్సిందే మరి.

## అబ్దుల్లాపురం ఎంపిటిసి మృతి



**వెలుగోడు,జూలై9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని అబ్దుల్లాపురం ఎంపిటిసి కనకమ్మ ఆదివారం అనారోగ్యం మృతిచెందారు.ఎంపిటిసి కనకమ్మ గత కొన్ని రోజులు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ మృతిచెందారు.ఎంపిటిసి పార్థీవదేహనికి శ్రద్ధాంజలి తెలిపిన ఎంపిపి లాలాం రమేష్ మృతురాలి కుటుంబసభ్యులకు రూ.10వేలు ఆర్థికసహయం చేశారు.కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల జయపాల్, వైస్ ఎంపిపి శంకర్‌నాయక్,సింగిల్‌విండో చైర్మన్ నాగేశ్వరరెడ్డి,ఎంపిటిసి రాజేష్,రైతు సంఘం నాయకులు రమణ తదితరులు పాల్గొన్నారు.

## కుందూలో నీటిని శాంపిల్‌కు పంపాం -జిసిఆర్

**కోవెలకుంట్ల,జూలై 9,ప్రభాతవార్త**



కుందూలోకి కలుసిత నీరు రావడము వాటిని టెస్టింగ్ కోసం ల్యాబ్‌కు పంపామని రిపోర్టు నేడు వస్తుందనిపట్టణ ఉపసర్పంచు జిసిఆర్ సూర్యనారాయణరెడ్డి చెప్పారు. అదివారము సాయంత్రము అయన విలేకర్లతో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితము కుందూ నదిలోకి కలుషిత నీరు రావడముతో పట్టణమును సరఫరా చేసే నీటిని ప్రస్తుతము బంద్ చేశామని అయితే అ నీటిని శాంపిల్‌కు పంపామని చెప్పారు. అ రిపోర్టు నేడు వస్తుందని చెప్పారు. ఈ కలుషిత నీటి వల్ల పట్టణంలోని యల్యం కాంపౌండు, చాకలి,డొంక రస్తా కానాల అంకిరెడ్డి కాలనీ, ఎవిఆర్‌రోడ్డు, సిద్దార్థ నగరు బోల్లవరము వీది, శివాలయంవీదులకు ట్యాంకర్ల ద్వారా నీటిని అందిస్తున్నామని చెప్పారు. అలాగే శ్రీరాంనగరు,స్వామినగరు బోరు నీటిని సరఫరా చేశామని చెప్పారు.అలాగే సమ్మరు స్టోరేజి ద్వారా ఫిల్టరు చేసిన నీటి యల్యం కాంపౌండు, స్వామినగరులకు అందిస్తున్నామని చెప్పారు.కావున ప్రజలు ఎవరు అదౌర్యపడవద్దని చెప్పారు.కుందూ నీరు శాంపిల్ రిపోర్టు వచ్చిన పిదప పుస్కలంగా నీరు వదలడము జరుగుతుందని చెప్పారు.

## జ్యోతిబాపూలే పాఠశాల చైర్మెన్ మృతి

**– ఇంట్లో నుంచి మెట్లు దిగుతూ ప్రమాదవశాత్తు కిందపడి మృతి...**



**వెల్దుర్తి,జులై9,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జ్యోతిబాపూలే బాలికల పాఠశాల చైర్మెన్ అనకల గిడ్డయ్య(40)ఆదివారం ఇంట్లో నుంచి మెట్లు దిగుతూ ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి అక్కడికక్కడే మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి అతని ఇంటికి వెళ్లి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.కుటుంబసభ్యులకు ఆయన భరోసా ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమపథకాలన్నీ వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు .వైకాపాకు విధేయుడుగా ఉంటూ కార్యకర్తగా పార్టీకి పలుసేవలు అందించాడన్నారు.ఈ విషయంను రవిరెడ్డి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లగా ఆ కుటుంబానికి తాను అండగా ఉంటానన్నారు. కుటుంబసభ్యులకు ఆమె సంతాపం తెలియజేశారు.అదేవిధంగా జ్యోతిబాపూలే పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు గిడ్డయ్య కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.మృతుని సోదరుడు అనకల యల్లక్రిష్ణ ఫిర్యాదు మేరకు వెల్దుర్తి ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.స్థానిక సిహెచ్‌సిలో మృతదేహానికి పోస్టుమార్టం చేయించి కుటుంబసభ్యులకు అప్పగించారు. కుటుంబసభ్యులు, బెస్తసేవాసంఘం,మిత్రుల అశ్రునయనాల నడుమ గిడ్డయ్య అంత్యక్రియలు నిర్వహించారు.గిడ్డయ్యకు భార్య క్రిష్ణవేణి,ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.

## 14న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా

**నందికొట్కూరు,జూలై 9,ప్రభాతవార్త:**

ఈ నెల 14న పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నియోజకవర్గం ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ ప్రోద్భలంతో వృత్తి నైపుణ్యాభివృద్ధి సంస్థ నంద్యాల జిల్లా వారి సహాకారంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లుగా కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత ఓ ప్రకటనలో తెలిపారు. అరబిందో, శ్రీరామ్ చిట్స్ ఇండియా లిమిటెడ్, భారత్ ఫిచ్ లిమిటెడ్, ఆదిత్య ఆర్గానిక్ ఈసిఓ టెక్నాలజీ, ఫ్రెస్‌బోల్, యంగ్ ఇండియా, కరీర ల్యాబ్ టెక్నాలజీ, ఓమిని హాస్పటల్ వంటి పెద్ద పెద్ద సంస్థలలో ఉద్యోగావకాశాలు పొందేందుకు ఏదైన డిగ్రీ , బిటెక్ చదివిన నిరుద్యోగులు తమ అర్హతను బట్టి ఉపాధి పొంద వచ్చునని, ఉదయం 9 గంటల నుండి ఎంపికలు జరుగుతాయని ప్రిన్సిపాల్ తెలిపారు.

# అబివృద్ధి మంత్రమే శ్రీశైలం ఈఓ లవన్న





**శ్రీశైలంప్రాజెక్టు,జూలై 9,ప్రభాతవార్త :** అష్టదశ జ్యోతిర్లింగక్షేత్రమైన శ్రీశైలం మహపుణ్యక్షేత్రం అబివృద్ధి మంత్రమే అచరనగా పాటించడం జరుగుతుందని శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారి సుద్దనకుంట లవన్న ప్రభాతవార్తకు వివరించారు.తాను 2021 వ సంవత్సరం ఆగస్టు నెల 28 వ తేదిన శ్రీశైలందేవస్థానం కార్యనిర్వహణాదికారిగా భాధ్యతలు చేప్పట్టడం జరిగిందని తెలిపారు. క్షత్రభివృద్ధి,పరిపాలన విదానంపై ఎన్నో ఆసంచలమైన సాహసోపేతమైన నిర్ణయాలను తీసుకోని భక్తుల మన్ననలను పొందగలిగామని అన్నారు.అదే విధంగా భక్తుల సౌకర్యాలపై నిరంతరం పట్టు సడలింపు లేకుండా శ్రీస్వామిఅమ్మవార్లకు అత్యంత ప్రితిపాత్రునిగా, సేవకునిగా,తన విధి నిర్వహణాలో పట్టు సాదించడం జరిగిందని చెప్పారు.దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో నాగులకట్ట,యాగశాల ప్రాంతంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో గ్రానేట్ బండపరుపు,సుమారు రూ.50 లక్షలతో పుష్కరిణీ యందు నీరాజన మండపం పనులు,భక్తుల సౌకర్యార్ధం క్షేత్రంలో ఎల్.ఈ.డి ప్రదర్శన యూనిట్లు,ప్రాచీన కట్టడాల పరిరక్షణలో దేవస్థానం పంచమఠాల పునరుద్ధరణ పనులు,ఆలయ పరిసరాల ఆహ్లాదకరంగా ఉండే విధంగా మాడ వీదుల అబివృద్ధి, పశ్చిమమాడ వీదిలో దాదాపు కోటి రూపాయల వ్యయంతో ఈ గ్యాలరీ పనులు,వసతి సౌకర్యాల కల్పనలో బాగంగా 224 గదుల సముదాయం గణేష్ సదన్ నిర్మాణపు పనుల వేగవంతం,హుండి రాబడి ఆదాయం పెంపుదలకు చర్యలు,దేవస్థానం అదినంలో ఏర్పాటు చేసిన శ్రీశైలం టివీ ద్వారా రెండు తెలుగు రాష్ట్రలే కాకుండా కర్ణాటక,మహరాష్ట్రలలో కూడా ఈ ప్రసారాలను అందుబాటులోకి తీసుకురావడం, పరిపాలనాంశాలలో పారధర్శకత ఉండే విధంగా వ్యవహరించడం,క్షేత్రంలోగల శాశ్వత దుఖాణాల మొండి బకాయిలను బారి స్థాయిలో దేవస్థానం ఆదాయంకు సమకూర్చడం,లలితాంబిక దుఖాణాల కేటాయింపులపై న్యాయస్థానం తీర్పును గౌరవిస్తూ దుఖాణాల కేటాయింపులు జరపడం, మల్లన్న భక్తుల సౌకర్యార్ధం ఉధయాస్తమానసేవ, ప్రధోశకాల సేవలను నూతనంగా ప్రారంబించడం, అదే విధంగా భక్తులకు వారంలో 4 రోజుల్లో దేవస్థానం నిర్ణయించిన సమయపాలనలో భక్తులకు ఉచిత స్పర్శదర్శనం కల్పించడం, కేంద్రప్రభుత్వం ప్రసాదం స్కిం ద్వారా క్షేత్రంలో చెప్పటిన అబివృద్ధి పనులను బారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ చేతుల మీదుగా ప్రారంబించడం, అటవిశాఖ,దేవదాయ ధర్మదాయశాఖల నడుమ ఉన్నా ఎన్నో ఏండ్ల తరబడి చిక్కుముడిగా ఉన్నా భూ వివాదం పరిస్కారం,భక్తునికి స్వామివారికి మధ్య టికేట్ల విక్రయాల్లో దళారి వ్యవస్థను కట్టడి చేసేందుకు స్వామివారి అభిషేకాలు,స్పర్శదర్శనం టికేట్లను అందుబాటులో ఉండే విధంగా ఆన్‌లైన్ పద్దతిని అందుబాటులోకి తీసుకురావడం తదితర అంశాలపై సేవాభావంతో కృషి సల్పడం జరిగిందని వ్యాకయనించారు.అదే విధంగా ప్రభుత్వ పెద్దల సహకారంతో,దేవదాయశాఖ ఉన్నాతాది కారుల ప్రోత్సహంతో,సాక్ష్యత్తు శ్రీస్వామిఅమ్మవార్ల ఆశీర్వదంతో తమ సంకల్పానికి సడలింపు లేకుండా దీక్షతో ముందుకు సాగుతూ క్షేత్రంలోని భక్తుల ఆధ్యాత్మిక భావాలను చూరగోంటూ తమ విధి నిర్వహణా చేయడంపై శ్రీస్వామిఅమ్మవార్ల కృపకు పాత్రునిగా నిలవడం గర్వించదగ్గ విషయం అన్నారు.





## 15న మంత్రి రోజా రాక

**నందికొట్కూరు,జూలై 9,ప్రభాతవార్త:**

ఈ నెల 15వ తీదీన ఆంధ్రప్రదేశ్ పర్యాటక సాంస్కృతిక మరియు యువజనాభివృద్ధి శాఖ మంత్రి శ్రీమతి రోజ నందికొట్కూరు నియోజకవర్గానికి వస్తున్నట్లుగా వైకాపా నాయకులు తెలిపారు. శాప్ చైర్మన్, యువజన విభగం అధ్యక్షులు బైరెడ్డి సిద్దార్థరెడ్డి కృషితో రూ.2.38 కోట్లతో పట్టణంలో మరియు పగిడ్యాలలో నిర్మించిన రెండు ఇండోర్ స్టేడియంలను ప్రాంభించేందుకు మంత్రి, శాప్ చైర్మన్ వస్తున్నట్లుగా వారు తెలిపారు.

## రాష్ట్రంలో ఎకరాకు రూ.10 వేల చొప్పున పెట్టుబడి సాయం అందించాలి

**కర్నూలు మున్సిపల్, జూలై 9, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం మాదిరిగా మన రాష్ట్రంలో కూడ ఒక ఎకరాకు రూ.10 వేల చొప్పున వ్యవసాయానికి పెట్టుబడిగా ఇవ్వాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె జగన్నాధం డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామి పథకాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయాలని, రైతులకు రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేయాలని, డా.స్వామినాధన్ కమిషనర్ సిఫారసులు అమలు చేయాలని, రైతులకు స్కేల్ అఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని, పెండింగ్ ప్రాజెక్టులు వెంటనే పూర్తిచేయాలని, వేదవతి, గుండ్రేవుల, ఆర్డీఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తు ఈనెల 11వ తేది అన్ని మండల కార్యాలయాల దగ్గర ధర్నా నిర్వహించాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పేర్కొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన జనసైనికునికి ఆర్థిక చేయూత



**ఉయ్యాలవాడ, జూలై 9, ప్రభాతవార్త:** ఉయ్యాలవాడ మండలం కొండుపల్లె గ్రామానికి చెందిన క్రీయాశీలకుడు కుందవరం సతీష్ ప్రమాదంలో గాయపడ్డారు. గాయపడిని సతీష్‌కు ఆళ్లగడ్డ నియోజకవర్గ జన సైనికులు రూ.11 వేలు ఆర్థికసాయం అందించారు. ఆర్థికసాయం చేసిన ప్రతిఒక్క జనసైనికునికి ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య ధన్యవాదాలు తెలిపారు. సతీష్ కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తరుపున కూడ అందేవిధంగా కృషిచేస్తామని ఆయన పేర్కొన్నారు.

## నేడు వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం

**నంద్యాల, జూలై 9, ప్రభాతవార్త:** ప్రజల నంచి ఫిర్యాదులు స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు సోమవారం పట్టణంలోని వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్‌జిలాని సమూన్ ఆదివారం తెలిపారు. స్పందన కార్యక్రమానికి ఉదయం 9.30 గంటలకు జిల్లా అధికారులందరు హాజరు కావాలని కలెక్టరు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల,నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ యధాతదంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు తెలిపారు. స్పందన కార్యక్రమంలో గత వారం నుంచి వినూత్న రీతిలో ప్రత్యేక చర్యలు చేపట్టామని ఇందకు అనుగుణంగా అధికారులు వ్యవహారించాలని ఆయన అదేశించారు.

## రైతులను ఆదుకోవాలి

**– రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ఈరన్న**

**పత్తికొండ,జూలై9,ప్రభాతవార్త:** రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద ఈరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు సాగు చేసే ఎకరాకు రూ.10వేలు ఇవ్వాలని,ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని,2022 పంటల ఇన్సురెన్స్ అన్ని పంటలకు వర్తింపజేయాలని,ఇందులో మిస్ అయిన రైతులను జాబితాలో చేర్చాలని,రైతులు బ్యాంకులో తీసుకున్న పంట రుణాలు మాఫీ చేయడంతోపాటు వివిధ డిమాండ్లను నెరవేర్చాలని నియోజకవర్గంలోని మండలాల తహశీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నా చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ ధర్నాకు రైతులు,ప్రజా సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.గత సంవత్సరం అధిక వర్షాల వల్ల వేసిన పంటలు తడిసి నష్టపోయారని ఆయన గుర్తు చేశారు.ఇందులో కొన్ని ప్రధాన పంటలకు ఇన్సూరెన్స్ అందించారని మిగిలిన వాటికి అందించలేదని ఆయన తెలియజేశారు.రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రావడంలేదని రైతులు బ్యాంకులో తీసుకున్న రుణాలతోపాటు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీలకు చేసిన అప్పులు కూడా తీర్చలేకపోతున్నరన్నారు.

## మైపర్‌లో ఘనంగా 2వ గ్రాడ్యుయేషన్ డే



**కర్నూలు విద్య, జూలై 9, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని మైపర్ ఫార్మసీ కళాశాల యందు 2 గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. కార్య క్రమానికి ముఖ్య అతిథిగా డా.సురేష్‌బాబు, సీనియర్ ప్రిన్సిపాల్ సైటింస్టు సిఐఎస్ఆర్ మరియు ప్రొఫెసర్ డివిఆర్ సాయి గోపాల్, క్లస్టర్ యూనివర్శిటి ఉపకులపతి పాల్గొనడం జరిగింది. ఈకార్యక్రమంలో కళాశాల డైరెక్టరు డా.ఆదిమూలపు సతీష్, అకడమిక్ డైరెక్టరు డా.స్టెల్లా సతీష్ పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ప్రధానం చేయడం జరిగింది. 2019-23 సంవత్సరాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.జె.రవికుమార్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.కె సతీష్, అకడమిక్ డీన్ రాజ్‌కుమార్ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పునర్నిర్మాణమే ఎబివిపి లక్ష్యం



**వెలుగోడు,జూలై 9,ప్రభాతవార్త:** జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా ఎబివిపి పనిచేస్తుందని మండల కన్వీనర్ చిన్న నరసింహులు ఆధ్వర్యంలో జరిగిన ఎబివిపి 75వ ఆవిర్భావ దినోత్సవంలో వక్తలు తెలిపారు. ఆదివారం స్తానిక కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా ప్రముఖ్ అన్నెం పార్థసారథిరెడ్డి పాలొగని జెండా విష్కరణ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు స్వామి వివేకానంద ఆశయాలే మన వారసత్వంగా దేశభక్తియే ఊపిరిగా, దేశమే ప్రాణంగా అమరవీరుల స్పూర్థిగా భరతదేశాన్ని విశ్వగురుగా మార్చడమే ధ్యేయంగా విద్యార్థులను నాయకులుగా దేశ భవిషత్తుకి సారథులుగా నిస్వార్థంగా విద్యారంగ, సామాజిక , జాతీయ సమస్యలపై నిరంతరం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ రవికిషోర్‌రెడ్డి, జిల్లా బాగ్ కన్వీనర్ దుర్గ, అక్రమ్ పూర్వపు ఎబివిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగుల కట్టను పునరుద్దిస్తాం-మాజీ యంపిపి

**కోవెలకుంట్ల,జూలై 9,ప్రభాతవార్త**

పట్టణములోని బనగానపల్లె చౌరస్తా వద్ద ఉన్న పూర్వకపు నాగుల కట్టను విరాళాలతో పునరుద్దిస్తామని మాజీ యంపిపి వాసగిరిపెద్దపెద్దయ్య చెప్పారు. అదివారము సాయంత్రము అయన విలేకర్లతో మాట్లాడుతూ చాలా కాలంగా బనగానపల్లె చౌ రస్తా వద్ద ఉన్న నాగుకట్ట శిథిలావస్థము చేరుకోవడము జరిగిందని చెప్పారు. అందువల్ల దాతల సహకారముతో దానిని తిరిగి పునరుద్దిస్తామని అయన చెప్పారు.కావున పట్టణ ప్రజలకు సహకరించాలని కోరారు.

# ఆత్మకూరు పట్టణంలో... పసి ప్రాణాలకు పసి ప్రాణాలకు రక్షణగా..

: సాధారణ కాన్పులే ఆ క్లినిక్ లక్ష్యం..అతి తక్కువ ఫీజుతో మెరుగైన వైద్య సేవలు.
: అనుభవం ఉన్న గైనకాలజిస్ట్ డాక్టర్ చేత పసిబిడ్డల ప్రాణాలకు రక్షణ.
: వైద్యశాల ప్రారంభించి ఆరు నెలలు కావస్తున్నప్పటికీ ఆ హాస్పిటల్లో అన్ని సాధారణ కాన్పులతో ఘన విజయం.






**ఆత్మకూరు జులై 08 ప్రభాతవార్త.** పసి ప్రాణాలకు రక్షణగా ఉంటూ ప్రాణం విలువ తెలిసిన వైద్య వృత్తిలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఆశయంతో ముందుకెళుతున్న ఈ రోజుల్లో సేవా దృక్పథంతో వైద్యంతో వ్యాపారం చేయకుండా పేదరికానికి అండగా నిలవాల్సిన ఆసన్నం కావడంతో మధ్యతరగతి కుటుంబాలకు సాధారణమైన కాన్పులతో పురిటి నొప్పులతో బాధపడుతూ కడుపు కోతలను తగ్గించాలని లక్ష్యంతోనే శ్రీ వేదాంత్ క్లినిక్ వైద్యశాలను ఆత్మకూరు పట్టణంలో భారతీయ స్టేట్ బ్యాంక్ వెనుక భాగంలో ఏర్పాటు చేశారు. ప్రముఖ పేరుగాంచిన గైనకాలజిస్ట్ డాక్టర్ చేత గర్భవతులకు సంతానం లేని వారికి మరియు సర్వ రోగాలకు వైద్యం అందించే విధంగా హాస్పటల్ ను ఏర్పాటు చేసుకున్నారు. ప్రారంభించి ఆరు నెలల సమయంలోనే సాధారణమైన కాన్పులతో వైద్యశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు గాంచిందని ప్రజల్లో అభినందనలు వెలబడుతున్నాయి. కార్పొరేట్ వైద్యంతో పేదోడి సొమ్మును రక్తంలా పిలిచే కొన్ని ప్రైవేట్ హాస్పిటల్లో సాధారణమైన కాన్పులు అవుతున్నప్పటికీ కాసుల కోసం కక్కుర్తి పడి ఎందరో మహిళల కడుపు కోతలే కోసి సిజేరియన్ పేర్లతో లక్షల రూపాయలు వసూలు చేస్తున్న ఈ రోజుల్లో పేదవారికి వైద్యం అందించాలని ఆశయంతో ప్రముఖ గైనకాలజిస్ట్ మహిళ డాక్టర్ చేత ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, కొత్తపల్లి మండలాలలో అతి తక్కువ సమయంలోనే 50కి పైగా సాధారణమైన కాన్పులను చేసి ఆ మహిళా వైద్యురాలు అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఎంత కష్ట కాన్పైనా సాధారణమైన కాన్పుగా చేయాలనేది ఆ హాస్పిటల్ యొక్క ముఖ్య ఉద్దేశం. 24 గంటలు అందుబాటులో ఉండి సర్వ రోగాలకు వైద్య సేవలు అందించేందుకు ముందుంటున్నారు. ఇటీవల కాలంలో రెండుసార్లు సిజేరియన్ చేసిన ఓ మహిళ గర్భవతి కి మళ్లీ సిజేరియన్ చేయాలని ప్రక్క వైద్యులు చెప్పడంతో ఒక్కసారి శ్రీ వేదాంత్ క్లినిక్ హాస్పిటల్ లో చూపించుకుందామని అక్కడికి వెళ్ళటంతో అక్కడ ఉన్న గైనకాలజిస్ట్ వైద్యురాలు దేవత రూపంలో ఆమెకు సాధారణమైన కాన్పు చేసి పండంటి బిడ్డకు తల్లికి పురుడు పోయడంతో ఈ విషయం కాస్త అందరి నోట్లో మంచి శుభ పరిమాణంగా భావించినట్లు తెలిసింది. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అధిక ధరలతో కార్పొరేట్ వైద్యం పేరుతో వేలకు వేల రూపాయలు ముక్కు పిండి సిజేరియన్ పేర్లతో సామాన్యుల జోకులు ఖాళీ చేస్తున్న ప్రవేట్ వైద్యుల అవతారం చూస్తే ఎవరు అక్కడికి వెళ్ళరు. అతి తక్కువ సమయంలోనే ఎలాంటి సిజేరియన్ లేకుండా సాధారణమైన కాన్పులే చేసేందుకు మొగ్గు చూపిన శ్రీ వేదాంత్ క్లినిక్ యాజమాన్యం శివఆర్య వైద్యశాల తరపున మరిన్ని స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంతో ముందుకు వెళుతున్నట్లు సమాచారం.

## విప్లవనాయకుడు కాంమ్రేడ్ ఉశేన్ అశయసాధనకు పోరాడుదాం



**నంద్యాల హాస్పటల్, జూలై 9, ప్రభాతవార్తః** విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి కార్మికవర్గ సమస్యలపై నిరంతరం పోరాటం సాగించి అమరుడైన కాం మ్రేడ్ కమాల్ ఉశేన్ ఆశయసాధనకు మనమంతా కృషిచేయాల్సి న అవసరం ఉందని సిపిఐఎంఎల్ న్యూడెమె క్రసీ పార్టీ కార్యదర్శి ఎం శంకర్, పిడిఎస్‌యూ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు ఎస్ఎండి రఫీలు పేర్కొన్నారు. ఆదివారం కార్యాలయంలో ఎస్ చౌడప్ప అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమాన్నినిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించారు. సంఘటిత అసంఘటిత కార్మికుల సమస్యలపై హామాలి కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేశాడన్నారు. అనేకసార్లు అరెస్టుకాబడి జైలు జీవితాన్ని గడిపారన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం తుదిశ్వాస విడిచేవరకు రాజకీయసిద్దాంతాలకు కట్టుబడిన కార్మిక నేత అని కొనియాడారు. కార్యక్రమంలో రఫీ, సామేలు, యాకోబ్, కిరణ్, ప్రతాప్, ఖాజామియా, షాహిన్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణి

**నంద్యాల విద్య, జూలై 9, ప్రభాతవార్తః** చదువుకోవాలనే తపన ఉన్న విద్యార్థులు పుస్తకాలు కొనలేని పేద విద్యార్థులకు విద్యా విషయంలో అన్నివిధాలుగా విద్యార్థులను అదుకునేందుకు రోటరీక్లబ్ ఎల్లప్పుడు ముందు ఉంటుందని పేద విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడుతుందని రోటరీక్లబ్ పిడిజి శ్రీరామ్‌మూర్తి పేర్కొన్నారు. ఆదివారం రోటరీభవన్‌లో రోటరీక్లబ్ అధ్యక్షులు దండే దస్తగిరి అధ్వర్యంలో ఉచితంగా చిన్మయా ఎయిడెడ్ స్కూల్ విద్యార్థులకు రూ. 10 వేల విలువ గల నోట్ పుస్తకాలను క్లబ్ సభ్యులు మాలేపాటి రాజశేఖర్ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అందించారు. రోటరీక్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ పేద ప్రజలకు, పేద విదా ్యర్థులకు సేవ చేయడంలో ఎల్లప్పుడు ముందు ఉంటుందని గత కొన్ని సంవత ్సరాలుగా పేద విద్యార్థులను ఈసంస్థ ఆదుకుంటుందని పేరొ ్కన్నారు. విద్య అనేది దొంగిలించబడేది కాదని కష్టపడి చదివితే వచ్చే విద్యను ఏవరు దొంగలించలేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రసిడెంట్ ఎన్‌సి మోహన్‌రెడ్డి, ట్రెజరర్ బాలకృష్ణ, సభ్యులు సుధామోహన్‌రెడ్డి, రామసుబ్బయ్య, ప్రసాద్‌రెడ్డి, నాగరాజరావు, రాగి రమేష్, సత్యనారాయణ, విజయశేఖర్‌రెడ్డి, విశ్వనాథ్, అశోక్‌రెడ్డి, గుప్తా, ధనుంజయ్, భూషణం, చిన్మయాస్కూల్ హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**చాగలమర్రి, జూలై9, ప్రభాతవార్త:**



మండలంలోని హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్(ఆర్‌ఎస్‌వో) రాష్ట్ర అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక చాగలమర్రిలోని బీసీ బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హాస్టల్ విద్యార్థులకు నిత్యవసర వస్తువులు, ట్రంక్ పెట్టెలు, బెడ్‌షీట్లు, ప్లేట్లు, గ్లాసులు విద్యార్థులకు ఇవ్వాలన్నారు. అదే విధంగా విద్యార్థులకు కాట్స్ ఏర్పాటు చేసి సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లను మరింత మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు రాత్రుళ్లు కిందపడుకోవడం వల్ల విషపురుగులు విద్యార్థుల మధ్య తిరగడం జరిగితే విద్యార్థులు ప్రమాదానికి గురవుతున్నరన్నారు. అందువల్ల వెంటనే విద్యార్థులకు కాట్స్ ఏర్పాటు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి పౌష్టికాహారం అందించాలంటే ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 3వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెస్ చార్జీలను నామమాత్రంగా పెంచిందన్నారు. అధికారంలోకి రాకముందు హాస్టల్ విద్యార్థులకు సన్నబియ్యం ఏర్పాటు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలు గడిచినా కూడా ఇంతవరకు సన్నబియ్యం ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వానికి సిగ్గుచేటని ఆయన విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న వార్డెన్, వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నిత్యవసరాల కోసం సోపు, షాంపు, బ్రష్‌లకు ఏర్పాటుచేసిన కాస్మొటిక్ చార్జీలు పెండింగ్ లేకుండా ప్రతినెల విడుదల చేసేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. హాస్టళ్లను నాడు-నేడులో చేర్చి అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, జూలై09, ప్రభాతవార్త** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణకు నంద్యాల జిల్లా వాస్తవ్యులు విష్ణువర్ధన్‌రెడ్డి కుటుంబ సభ్యులు రూ. 1,01,116/-ల విరాళమును దేవస్థానం అదికారికి అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు. తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

# 'ప్రకృతి సహజ సంపద బెలుంగుహలు ..!'

- పర్యాటకులను కనువిందు చేస్తున్న గుహల అందాలు
- దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా బెలుంగుహలు












**కొలిమిగుండ్ల, జూలై 9, ప్రభాతవార్తః** కొన్ని వేల సంవత్సరాల క్రితం భూమి అంతర్భాగంలో నదీ జలాల ప్రవాహంతో ఏర్పడిన బెలుంగుహల్లో పకృతి అందాలు ఎన్నో నిక్షిప్తమైవున్నాయి. ప్రపంచంలో రెండో అతిపెద్ద గుహలుగా వున్న బెలుంగుహలు దినదినాభివృద్ధి చెందుతూ, లక్షలాది రూపాయల అదాయాన్ని గడిస్తూ దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా వెలుగొందుతున్నాయి. దేశ, విదేశీ పర్యాటకులతో నిత్యం కళకళలాడే బెలుంగుహలను మొట్టమొదటగా 1884లో ఐరోపాకు చెందిన రాబర్ట్ బ్రూస్‌పూటే వెలుగులోకి తెచ్చాడు. అతర్వాత 1982-1984 మధ్య కాలంలో హెచ్‌డి గేబర్ అను పశ్చిమజర్మనీకి చెందిన గుహల పరిశోధకుడు తన బృందంతో 3.225 కిలో మీటర్లు పరిశోధించి ఈపటాన్ని గీశాడు. 1989లో ఏపి అర్కియాలజీ డిపార్టుమెంటు వారు తమ అధీనంలోకి తీసుకున్నారు. అనంతరం 2000 టూరిజం శాఖ ద్వారా వీటిని అభివృద్ధి పరిచి, 2003 ఏపి టూరిజం ద్వారా గుహలను జాతికి అంకితం చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు లక్షలాది మంది సందర్శకులు వీటిని తిలకిస్తూ అనందం వ్యక్తంచేశారు. 1997లో అల్‌ఇండియా రెడియో బృందం ఈ బెలుంగుహలను సందర్శించి, బెలుంగుహలపై ప్రత్యేక కథనాన్ని కూడా అకాశవాణిలో ప్రపంచ వ్యాప్తంగా ప్రసారం చేసింది.

**బెలుం గుహల చరిత్ర:** అసియా ఖండానికే తలమానికంగా వున్న ఈ బెలుంగుహలు సుమారు 2,114 మీటర్లు పొడవు కలిగివున్నాయి. ప్రపంచంలో ప్రథమ స్థానంలో విమయాత్ గుహలుండగా, ద్వీతీయ స్థానంలో బెలుంగుహలు వుండడం గర్వించదగ్గ విషయం. బెలుంగ్రామం అసలు పేరు బిలం. బిలం అనగా రంధ్రం. బెలుం గ్రామాన్ని ఈబిలం గుండా ప్రవహించే నీటి అధారంగా నిర్మించినట్లు పూర్వికుల కథనం. బిలం పేరు కాస్తా కాలక్రమేణా బెలుంగా మారిపోయింది. బెలుం గ్రామానికి అనుభంధంగా ఈగుహలు వుండడంతో ఈగుహలకు బెలుం గుహలుగా పేరు వచ్చింది. బెలుం గుహలకు మూడు ముఖ ద్వారాలు వున్నాయి. బెలుం ప్రధాన గుహలకు 2కి.మీ దూరంలో బెలుం గ్రామంలో మరో గుహ వుంది. ఈగుహ నీటి ప్రవాహంతో నిండివుంటుంది. దీన్నే గ్రామస్థులు దిగుడు బావిగా ఉపయోగించుకుంటున్నారు. ఇక మూడవది ఇదే గుహలోని అంతర్భాగంగా ప్రవేశ మార్గంగా అభివృద్ధి పరిచారు. ఈముఖ ద్వారంగుండా లోపలికి ప్రవేశించగానే గుహల లోపల 100మీటర్లు విశాలంగా వుంది. ఒకే సమయంలో రెండు వామనాలు వెళ్లగలిగే స్థాయిలో వెడల్పు, 20మీటర్లు ఎత్తు వున్నాయి. అలా కొంత దూరం లోపలికి వెళ్లగానే 50మీటర్లు వెడల్పు పోతూ, పోతూవుండగా కొన్ని చోట్ల మనిషి మాత్రమే వెళ్లగలిగే స్థాయిలో గుహలు వున్నాయి. చిన్నచిన్న పాయలుగా విడిపోయిన చాలా గుహలను ఇప్పటికీ పర్యాటక శాఖ అభివృద్ధి పరచలేదు. మరోవైపు ఈ బెలుం గుహలు గుత్తి గుహలతో సైతం అనుసంధానంగా వున్నాయన్న కథనం కూడా పూర్వకాలం నుండి ఇక్కడ ప్రచారంలో వుంది. ఇక గుమల లోపలి అందాలను పరిశీలిస్తే నునుపైన పైకప్పు, కోడిగుడ్డు అకారం, ఏనుగు తల, వివిధరకాల శిల్పాల అకారంలో మనిషి చెక్కని శిల్పాల్లా సందర్శకులను అకట్టుకుంటున్నాయి. ఈగుహలు మానవ నిర్మితాలు కావు. కొన్ని వేల సంవత్సరాల క్రితం భూగర్భంలో జరిగే మార్పులవల్ల ఏర్పడినట్లు పరిశోధకులు వెల్లడిస్తున్నారు. బెలుంగుహల చుట్టూ 124 గుహలు ఉన్నట్లు గేబర్ తన పరిశోధనలో వెల్లడించాడు. కొన్నివేల సంవత్సరాలు చీకటి గుహలుగా మగ్గిన బెలుంగుహలను ఎట్టకేలకు అంధ్రప్రదేశ్ టూరిజంశాఖ అభివృద్ధి పరిచింది. అప్పట్లో రూ. కోటికి పైగా నిధులు వెచ్చించి గుహల్లో సిసి. రోడ్లు, ఫెన్సింగ్, విద్యుత్‌సౌకర్యం, వంతెనలు, పర్యాటకులను అకర్షించడానికి అక్కడక్కడా ఫౌంటేన్లు, జలపాతాలు ఏర్పాటుచేశారు. సందర్శకుల సౌకర్యార్థం గుహల అవరణంలో రెస్టారెంట్, డార్మిటరీ, స్నాక్‌బార్, ఐలాండ్, విశ్రాంతి షెల్టర్లు, చిల్డ్రన్‌పార్కులు ఏర్పాటుచేశారు. గుహల లోపల అక్సిజన్ తక్కువగా వున్న ప్రాంతాల్లో బ్లోయర్స్‌ను ఏర్పాటు చేసి గాలిని అందిస్తున్నారు. మరోవైపు గుహల అవరణంలో 60అడుగుల బుద్ధవిగ్రహం ఏర్పాటుచేశారు. అమరావతికి చిహ్నమైన బుద్ధ విగ్రహం సందర్శకులకు ప్రత్యేక అకర్షణగా నిలుస్తోంది. పర్యాటకులు గుహల్లో చూడవలసిన ముఖ్య ప్రదేశాలు:-

**1. చలపతి రెడ్డి హాల్:** ఇది పెద్ద ఫంక్షన్ హాలు వంటింది. బెలుం గ్రామానికి చెందిన కీ.శే. రిటైర్డ్ డిఎస్పీ చలపతిరెడ్డి గుహలు వెలుగులోకి రావడానికి కృషిచేశారు. దీంతో టూరిజంశాఖ అయన గుర్తుగా దీనికి చలపతిరెడ్డి హాల్‌గా గుర్తించింది. దీంతో పాటు పైన గుహల అవరణంలో అయన విగ్రహాన్ని కూడా వారి కుటుంబసభ్యులు ఏర్పాటుచేశారు.

2. ధ్యానమందిరం: ఇందులోకి ప్రవేశిస్తే మనకు ధ్యాన మందిరంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. పది మంది కూర్చునే వీలుండి ఎంతో ప్రశాంతమైన వాతావరణం మనకు ఇక్కడ లభిస్తుంది. దీంతో దీన్ని ధ్యాన మందిరంగా గుర్తించారు.

**3. వేయ్యి పడగలు:** ఇవి నిజానికి పడగలు కావు. గుహల్లో వున్న అపార సున్నపురాయి వేడికి కరిగి గుహల అంచుల నుండి కిందకు జారి పడగలాంటి అకారాన్ని కలిగి వేల సంఖ్యలో కనిపిస్తాయి.

**4. ఊడల మర్రి:** ఇది చూడగానే మర్రిచెట్టును తలపిస్తుంది. స్టాలక్‌టైట్స్‌తో ఏర్పడ్డ అద్భుతమైన దృశ్యం. ఒకచిన్న గదిలాంగి ప్రదేశంలో మొదలు నుండి ఊడలులాగా జాలువారి మర్రిచెట్టును పోలివుంది.

**5. మాయా మందిరం:** ఇది ముమ్మాటికీ మాయా మందిరమే! గోడలకు పైనుండి కిందకు సర్పాల్లాంటి అకారంలో స్టాలక్‌టైట్స్ ఏర్పడ్డాయి.

**6. పాతాళగంగ:** ఇక్కడ పర్యటిస్తే నిజంగా పాతాళగంగ లాగే అనుబూతి కలుగుతుంది. ఇక్కడ పైగుహలో నుండి నీరు కింద గుహలోకి ధారపాతంగా ప్రవహిస్తుంటుంది. నీరు మాత్రం స్వచ్ఛంగా వుంటుంది. గుహల్లోనే గుమల మీద గుహలు వుండడం అపార్ట్‌మెంట్స్‌ను తలిపిస్తూ అశ్చార్యానికి గురిచేసు ంది. ఇక్కడ నీటిలో నివశించే చేపలు గుడ్డి చేపలుగా పరిశోధనలో తేలింది. ఇవి పుట్టుకతోనే చీకట్లో పుట్టి, చీకట్లోనే వుండడంతో ఇవి వాటి దృష్టిని కోల్పోయినట్లు పరిశోధకులు వెల్లడించారు.

**7. కోటి లింగాలు:** ఇవి నిజంగా శివలింగాలు కావు. బెలుంగుహల్లో వున్న సున్నపురాయి ఖనిజంతో కూడుకున్నవి. ఇవి వేడికి కరిగి ధారలుగా పైకప్పు నుండి కిందకు బొట్లు, బొట్లుగా జారి పడడంతో ఏర్పడ్డ శిలలను స్టాలక్‌టైట్స్ అని శాస్త్రవేత్తలు పిలుస్తున్నారు. వీటినే ఇక్కడ కోటి లింగాలుగా సందర్శకులకు చూపిస్తారు.

**8. పార్వతమ్మ గుడి:** ఇది గుడిలాంటి ఓ ప్రశాంతమైన గది.

**9. సప్త స్వరాలు:** ఇక్కడ ఏర్పడిన శిలలను గట్టిగా చేతితో వీణలాగా మీటితే రకరకాల ధ్వనులు వినిపిస్తాయి. వీటినే సప్తస్వరాలుగా గుర్తించారు. వీటితో పాటు గుహల గోడలకు అక్కడక్కడా ఏనుగు తల, గద లాంటి ఏన్నో సహజసిద్దంగా ఏర్పడిన అకృతులు పర్యాటకులను కనువిందుచేస్తున్నాయి. ఈ గుహల్లోనే మూడు వేల మందికి పైగా కూర్చునే వీలున్న విశాలమైన మాలు వున్నట్లు ప్రతీతి. అయితే ఇది పర్యాటఖ శాఖ వారు మనుకు అందుబాటులోకి తేలేదు.

**10. బుద్ధ విగ్రహం:** పర్యాటఖ శాఖ వారు గుహల అవరణంలో ఏర్పాటుచేసిన సుమారు 60అడుగుల బుద్ధ విగ్రహం ప్రత్యేక అకర్షణగా నిలుస్తోంది. ఈ బుద్ధ విగ్రహం గుహలకే తలమానికంగా వుంటూ పర్యాటకుల మనసు దోచుకుంటోందనడంలో ఎటువంటి సందేహం లేదు. ఏది ఏమైనా దేశానికే గర్వకారణమైన ఈ బెలుంగుహలను ప్రతి భారతీయుడు తప్పక సందర్శించి తీరాల్సి ందేనంటున్నారు పర్యాటక ప్రియులు.

# కర్ణాటక మద్యం సరఫరాపై అడ్డుకట్ట వేస్తాం ; సెబ్ సీఐ

### - అక్రమ కర్ణాటక మద్యం కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

**ఆదోనిటౌన్, జూలై09, ప్రభాతవార్త ;** అక్రమ కర్ణాటక మద్యం సరఫరా జరగకుండా ఎప్పటికప్పుడు అడ్డుకట్ట వేస్తామని సెబ్ సీఐ హరిక్రిష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆదోని పట్టణంలోని అరుణయ్యవీధికి చెందిన బి.హనుమంతు అనే వ్యక్తి కర్ణాటక రాష్ట్రానికి చెందిన ఓసీ డీలక్స్ విస్కీ ప్యాకెట్లు కలిగి ఉండగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. సదరు వ్యక్తి నుంచి 74 ఓసీ డీలక్స్ విస్కీ ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. ఎవరైనా అక్రమ మద్యం సరఫరా చేసినా, కలిగి ఉన్నా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో సెబ్ ఎస్ఐలు శివప్రసాద్, మధు, పీసీలు సోమేష్, ముని, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## 'పేకాట స్థావరంపై దాడి - రూ.20,140స్వాధీనం'

**కొలిమిగుండ్ల, జులై 9, ప్రభాతవార్త**



మండలంలోని బందార్లపల్లె గ్రామ సమీపంలోని నేలబెలుం ఆలయం వద్ద పేకాట స్థావరంపై దాడి చేసినట్లు కొలిమిగుండ్ల ఎస్ఐ రమేష్‌రెడ్డి వెల్లడించారు. ఆదివారం బందార్లపల్లె సమీపంలో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు దాడిచేసి, 5మంది పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకొని, వారి నుండి రూ.20,140 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రమేష్‌రెడ్డి వెల్లండించారు. అసాంఘీక కార్యకలాపాలపై కఠిన చర్యలు చేపడతామని ఎస్ఐ రమేష్‌రెడ్డి అన్నారు.

## పాముకాటుకు గురైన ఉపాధి కూలీ మృతి

**మిడుతూరు, జూలై09, ప్రభాతవార్త ;**

మండలంలోని కనుమూరు గ్రామ పరిధిలో పాముకాటుకు గురైన వృద్ధురాలు మంగమ్మ చికిత్స పొందుతూ కోలుకోలేక ఆదివారం మృతి చెందింది. ఇటీవల కడుమూరు గ్రామ పరిధిలోని కాకిలేరు వాగులో ఉపాధి పనుల్లో భాగంగా ఆమె పని చేస్తుండగా పాముకాటు గురైంది. దీంతో వెంటనే ఆమెను స్థానికంగా చికిత్స చేయించి వెంటనే కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రికి మెరుగైన చికిత్స కోసం తరలించారు. అయితే ఆమె కోలుకోలేక మృతి చెందింది.

## వాహనంలో తరలిస్తున్న 80పిడిఎఫ్ బియ్యం స్వాధీనం



**పగిడ్యాల, జూలై 9,ప్రభాతవార్త**

పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రాతకోట నుంచి భాస్కాపురం పోవు రస్తా చర్చిదగ్గర అశోక్ లైలాండు ఎపి 39టిటి 0912 వాహనంలో 80పిడిఎఫ్ బియ్యం సంచులు తరలిస్తుండగా ఆదివారం స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక్కొక్క సంచిలో 50కేజీల బియ్యం వున్నాయని నలుగురు ముద్దాయిలపై కేసునమోదు చేసి అరెస్టుచేశామన్నారు. ప్రకాశం జిల్లా దూదేకుల కాశీం, పల్లె ప్రసాద్, కాటేపోగు శివ ప్రసాద్, దూదేకుల దరగయ్యపై ముగ్గురు అత్మకూరు మండలం కృష్ణాపురం చెందినవారన్నారు. వీరు అందరు కలిసి తక్కువ ధరకు పిడిఎఫ్ బియ్యం పగిడ్యాల మండల పరిధిలో కొనుక్కొని దోర్నాల, మార్కాపురం, కుంట తదితర ప్రాంతాల్లో ఎక్కువ లాభాలను పొందాలనే ఉద్దేశ్యంతో ఈ బియ్యం అమ్మేముతాను పట్టుకోవడం జరిగిందనీ ఎస్ఐ నాగార్జున తెలిపారు.

## తెలంగాణ కారు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి

**నంద్యాల క్రైం, జూలై 9, ప్రభాతవార్తః**

కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మదార్‌సా (65) అనే వ్యక్తిని చిత్తూరు నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మదార్‌సా పండ్ల వ్యాపారం చేసేవాడు. ఆదివారం ఫ్రూట్స్ వ్యాపారం చేయడానికి చాబోలు వెళ్తి రోడ్డు దాటుతుండగా ప్రమాదం సంభవించింది. విషయాన్ని తెలుసుకున్న నంద్యాల తాలూక పోలీసులు అక్కడికి చేరుకొని ప్రమాదనం జరిగిన ఘటనపై పరిశీలించారు. కారును స్వాధీనం చేసుకొని కేసు నమోదుచేసుకున్నారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## వాన కోసం గంగమ్మ ఊరేగింపు

ప్యాపిలి జూలై9(ప్రభాతవార్త): వాన రాక ప్రాణం పోకడ ఎవ్వరు చెప్పలేరన్నది జగమెరిగిన సత్యం. సమృద్ధిగా వానలు కురవాల్సిన వర్షాకాలంలో వానచినుకులు కురువకుండ మొండికేస్తున్నాయి. వర్షాల కోసం కప్పలకు వివాహలు, గంగమ్మ ఊరేగింపులను నిర్వహిస్తారు. ప్యాపిలి పట్టణంలో ఆదివారం వానల కోసం రజక సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ ఊరేగింపును నిర్వహించారు. మహిళలు గంగమ్మ తల్లిని నెత్తిన పెట్టుకుని బోనాలతో పట్టణ పురవీధుల గుండా ఊరేగింపును నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ వానలు సకాలంలో రాకపోవడం వల్ల విత్తన విత్తనాలను నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. వర్షాలు కురవాలని గంగమ్మ తల్లికి పూజలు చేస్తున్నామని తెలిపారు. ప్రజల మొరను అలకించి గంగమ్మ దివి నుండి భూవికి దిగిరావాలని ఆశిస్తున్నారు.



## విశ్వబ్రాహ్మణుల అభివృద్ధి.. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికే సాధ్యం..!

: శ్రీశైలంలో అన్నదాన సత్రం స్థలం కోసం స్పందించిన ఎమ్మెల్యే శిల్ప
: వైసీపీ పార్టీలో కీలకంగా రాజకీయాలు కొనసాగిస్తున్న బాణాల మోహన ఆచారి
: నియోజకవర్గంలో విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చేందుకు ఎమ్మెల్యే శిల్ప
: ప్రతి గ్రామంలో ఓటు బ్యాంకు ఉన్న విశ్వ బ్రాహ్మణుల నాయకుల పై ప్రత్యేక దృష్టి



**ఆత్మకూరు జులై 7 ప్రభాతవార్త**

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని సామాజిక వర్గాల ప్రజల్ని రాజకీయంగా ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా వైసిపి పరిపాలన రాష్ట్రంలో కొనసాగుతున్న నేపథ్యంలో నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం లోని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మరో ప్రత్యేక దృష్టి సాధించనున్నారు బడుగు బలహీన వర్గాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వైసిపి ప్రభుత్వం ముందుకు ఉరకలు వేస్తుందని చెప్పవచ్చు ఇందులో భాగంగానే శ్రీశైలం నియోజకవర్గం లో ఓటు బ్యాంకు ఉన్న విశ్వబ్రాహ్మణల అభివృద్ధి ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కే సాధ్యమవుతుందని విశ్వబ్రాహ్మణులు చర్చించుకోవడం ఆత్మకూరు పట్టణంలో హాట్ టాపిక్ గా మారింది...

ఆత్మకూరు మండల పరిధిలోని వైసిపి సీనియర్ నాయకులు విశ్వబ్రాహ్మణుడు బనాల మోహనాచారికి ప్రత్యేక గుర్తింపు ఇవ్వడంతో విశ్వబ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రతి గ్రామంలో విశ్వబ్రాహ్మణులతో కలిసి వైసిపి రాజకీయాలను కొనసాగించే విధంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు సమాచారం.

**విశ్వబ్రాహ్మణుల శ్రీశైలం అన్నదాన సత్రానికి స్థలం కోసం స్పందించిన ఎమ్మెల్యే శిల్పా**

దేశంలోనే జ్యోతిర్లింగాలలో ఒకటైన మల్లికార్జున భ్రమరాంబికా దేవి ఆశీస్సుల కోసం వచ్చే భక్తులకు విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో అన్నదాన సత్రాన్ని ఏర్పాటు చేసుకొని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ఆశీస్సులతో స్థలం కేటాయించాలని వైసిపి కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పాను శ్రీశైలం అన్నదాన సత్రం విశ్వబ్రాహ్మణుల సంఘం నాయకులు నాగభూషణం ఆచారి బాలయ్య ఆచారి సాయిబాబా ఆచారి సిద్ధార్థ ఆచారి ముష్ఠ పల్లె విశ్వరూప ఆచారి వీరాపురం సహదేవ ఆచారిలు కలిసి ఎమ్మెల్యేతో స్థల విషయం చర్చించినట్లు తెలిసింది మహాశివరాత్రి ఉగాది పర్వదినం పండగను పురస్కరించుకునే భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే మాట్లాడినట్టు తెలిసింది.

**నియోజకవర్గం లో వైసిపి పార్టీ రాజకీయాలలో ముందుకు దూసుకెళ్తున్న బాణాల మోహన ఆ చారి**

విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి చొరవతో శ్రీశైలం నియోజకవర్గం వైసిపి పార్టీలో రాజకీయాలలో రోజురోజుకు బలోపేతం అవుతున్న బాణాల మోహనా చారి వెన్నంటిగా ఉంటూ ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడే నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నియోజకవర్గంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అడుగుపెట్టిన రోజు నుంచి ఈరోజుటి వరకు ఆయనతోపాటు తనదైన శైలిలో బాణాల మోహన ఆచారి రాజకీయాలను కొనసాగిస్తున్నారు ఓటు బ్యాంకు ఉన్న నాయకులను అందరిని కలుపుకొని పోయే విధంగా వైసీపీ పార్టీలో కీలకంగా రాజకీయాలకు కొనసాగిస్తూ ఎమ్మెల్యేకు వెన్నంటిగా నడుస్తున్న మోహన ఆచారికి పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఎమ్మెల్యే ఇచ్చినట్లు ఇంద్రేశ్వరం గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు అందరికీ అండగా నిలిచే విధంగా వైసీపీ పార్టీలో రాజకీయాలు కొన సాగిస్తున్నారు



## ఆర్థిక సహాయం చేసిన పోచమిరెడ్డి సేవాదళ్



**పత్తికొండ, జూలై9, ప్రభాతవార్త:**

పోచమిరెడ్డి సేవాదళ్ సభ్యులకు గాని, వారి కుటుంబంలో ఎవరికైనా ప్రమాదశాత్తూ ప్రమాదం జరిగినా, మృతి చెందడం జరిగినా పోచమిరెడ్డి సేవాదళ్ ఆదుకుంటుందని, సేవాదళ్ వ్యవస్థాపకులు పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి మనస్సున్న మారాజు అని సేవాదళ్ సభ్యులు పేర్కొంటున్నారు. పత్తికొండ పట్టణంలోని చింతకాయల వీధిలో నివాసముంటున్న సేవాదళ్ సభ్యుడు కరణం రంగన్న శనివారం మృతి చెందారు. దీంతో సేవాదళ్ సభ్యుడై కరణం రంగన్న దహన సంస్కారాలకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. దాదాపు ఈ పట్టణంలో 2వేలకు పైగా పోచమిరెడ్డి సేవాదళ్ సభ్యులు ఉన్నారు. ఆ సభ్యుల్లో ఎవరైనా ప్రమాదానికి గురైన, మరణించినా సేవాదళ్ అండగా ఉండి వారిని ఆదుకుంటున్నందన్నారు. సేవాదళ్ వ్యవస్థాకుడు పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి సేవలను మరువలేనివని సేవాదళ్ కుంటుబ సభ్యుల అండదండలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. పట్టణంలోని నిరుద్యోగులకు వివిధ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదలైనప్పుడు వారికి ఉచితంగా కోచింగ్ ఏర్పాటుచేసి తగు రీతిలో సేవలు అందించారన్నారు. పట్టణంలో సొంత ఖర్చులతో వాటర్ ప్లాంట్లను ఏర్పాటుచేసి సేవాదళ్ కుటుంబ సభ్యులకు ఇంటికి 40లీటర్ల మినరల్‌వాటర్‌ను పంపిణీ చేస్తూ మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇప్పించి కుట్టుమిషన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మనస్సున్న మారాజు కాబట్టి పట్టణంలో ఎవరైనా మరణిస్తే వైకుంఠరథాన్ని కూడా ఉచితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గ ప్రజలకు, సేవాదళ్ కుటుంబ సభ్యులకు ఏ కష్టంమొచ్చిన సేవాదళ్ స్పందిస్తుందని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో మురళీధర్‌రెడ్డి సేవాదళ్ సంస్థ ఇప్పటికే పేద ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి విద్య, ఉపాధి కొరకు సేవాదళ్‌ను ఆశ్రయిస్తే కృషి చేస్తుందన్నారు. ప్రతి పేదవారికి ఏదో ఒకరకమైన సహాయం చేయడం జరుగు తుందన్నారు. పోచమిరెడ్డి సేవాదళ్ అందిస్తున్న సేవలను మరువలేమని మనస్సున్న మారాజు పోచమిరెడ్డి మురళీధర్‌రెడ్డి అని ఆయనకు ఎల్లవేళలా అండగా ఉంటామని సేవాదళ్ కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. ఈ కార్యక్రమంలో గోవిందు, కోటి, కరణం చంద్ర, వినోద్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## మా పిల్లలు హాస్టల్ ఆహారమే బాగుందంటున్నారు

### - వెల్దుర్తి ఎస్సీ బాలురవసతిగహాంలో మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం...
### - వసతిగృహా విద్యార్థులకు భోజనం విషయంలో రాజీపడేది లేదంటున్న ఎస్‌డబ్ల్యూఓ..

**వెల్దుర్తి, జులై9, ప్రభాతవార్త**

మా పిల్లలు హాస్టల్‌లో పెట్టే టిఫిన్, మధ్యాహ్న, రాత్రి భోజనమే ఎంతో రుచిగా ఉందని తమకు చెబుతున్నారని వసతిగృహ విద్యార్థుల తల్లితండ్రులు చెబుతున్నారు. వెల్దుర్తి ఎస్సీ బాలురవసతిగృహంలో తాము తమ పిల్లలను చదివించుకునేందుకు వదిలామని వారు అన్నారు. అయితే ఇక్కడ ఎస్‌డబ్ల్యూఓ(వార్డెన్) ఉస్మాన్‌బాష క్రమశిక్షణతో విద్యార్థులకు తమ పిల్లలలాగా చూసుకుంటున్నారన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో విద్యార్థుల తల్లి తండ్రులు వారి పిల్లలకోసం తమ ఇంట్లో వండుకొని వసతిగృహానికి వచ్చి వారికి ఇవ్వడం, లేదా తినిపించి వెళ్లడం జరుగుతుంది. అయితే ఇంతటి రుచికరమైన వంటలు తాము కూడ చేసుకోలేమని వసతిగృహామైన ఇక్కడ పెడుతున్నారని తమ పిల్లల ద్వార తెలుసుకొని వారు సంతోషపడ్డారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన మెనూను వార్డెన్ తూచ తప్పకుండా అమలు చేయడంపై వారు వార్డెన్‌ను అభినందించారు. మా పిల్లల ఆరోగ్యం పట్ల సైతం వార్డెన్ శ్రద్ధ వహించి తమకు సమాచారం ఇస్తున్నారన్నారు. చదువుకై ట్యూటర్లను ఏర్పాటుచేసినట్లు వారు పేర్కొన్నారు.

**వసతిగృహా విద్యార్థులకు భోజనం విషయంలో రాజీపడేది లేదంటున్న ఎస్‌డబ్ల్యూఓ..**

ఈ సందర్భంగా ఎస్సీ బాలుర వసతిగృహ వార్డెన్ ఉస్మాన్‌బాష మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు భోజనం విషయంలో తను రాజీ పడేది లేదని చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ప్రీ-మెట్రిక్ వసతిగృహాలలో దినసరి ఆహారపట్టికను అధికారులు ఏర్పాటుచేశారన్నారు. ఆ పట్టికలో ఉండే మెనూ ప్రకారమే ఇక్కడ విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం వార్డెన్ దగ్గరుండి మెనూలో ఆహార పటి్టక ప్రకారం టిఫిన్‌కు గోధుమపూరి, బంగాళదుంపబఠాణి కుర్మా, ఉడకబెట్టిన కోడిగ్రుడ్డు, అనంతరం వేరుశనగచిక్కి, మధ్యాహ్నం చికెన్ బిరియాని, రైతా, గోంగూర చట్నీ సాయంకాలం సేమియా పాయసం, రాత్రి అన్నం, సాంబార్, క్యారెట్ పెసరపప్పు కూర, మజ్జిగ అరటిపండును అందించారు. విద్యార్థులకు ఈ వంటలు రుచికరంరగా ఉన్నాయో లేదో కడుపు నిండుతుందా అని వారినే అడుగుతూ భోజనశాలలో తిరుగుతూ వార్డెన్ పరిశీలించారు.



## యువత క్రీడల్లో రాణించాలి - బీసీ ఇందిరారెడ్డి

**బనగానపల్లెరూరల్, జూలై9, ప్రభాతవార్త:**

బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని అవుకు మండలం సుంకేసుల గ్రామానికి చెందిన కొందరు యువకులు తాము ఎంతో ఉత్సాహంగా ఆటలు ఆడుకోవాలనే ఉద్దేశ్యంతో ఆదివారం బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డిని తమకు క్రికెట్ కిట్ కావాలని సంప్రదించడం జరిగింది. ఈ మేరకు వెంటనే స్పందించిన బీసీ ఇందిరారెడ్డి ఆ యువకులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆమె సూచించారు. అదే విధంగా విద్యార్థులు క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని ఆమె పేర్కొన్నారు. క్రీడల్లో రాణిసే్త తల్లిదండ్రులతోపాటు గ్రామానికి, చదివే పాఠశాలకు మంచి పేరు వస్తుందని ఆమె తెలియజేశారు. క్రీడాకారులకు అండగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సుంకేసుల గ్రామ యువకులు పాల్గొన్నారు.



## పెద్దమ్మతల్లి ఆలయానికి బోరు మోటార్ వేయించిన భక్తులు



**గడివేముల, జూలై09, ప్రభాతవార్త ;**

మండలకేంద్రమైన గడివేములలో వెలిసిన భక్తుల పాలిట కొంగుబంగారమై విరాజిల్లుతున్న మూల పెద్దమ్మతల్లి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మంచినీటి బోరుకు కొత్తపల్లె మండలం దుద్యాల గ్రామానికి చెందిన కీ.శే. శకుంతలమ్మ జ్ఞాపకార్థం భర్త కొల్లూరు కృష్ణమూర్తి కుమారులు కొల్లూరు వేణుగోపాల్‌శెట్టి, కొల్లూరు శ్రీనివాసగుప్తలు ఆలయ ఈఓ మోహన్, ఆలయ చైర్మన్ చిన్నన్న, ధర్మకర్తల సమక్షంలో మోటారును అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ కమిటీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. దాత మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తమవంతు సాయంగా రూ.35 వేలు విలువ చేసే బోరు మోటార్‌ను వేయించామని, గతంలో కూడా రెండుసార్లు ఆలయానికి అవసరమైన రూ.30 వేలు విలువ చేసే ఎలక్ట్రికల్ డ్రమ్స్‌ను ఇప్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు కేశాలు, వాల్మీకి సభ్యులు, బొరుగుల శీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన వైసీపీ ప్రభుత్వం

కర్నూలు మున్సిపల్, జూలై 9, ప్రభాతవార్తః స్థానిక సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ షరీఫ్ తీవ్రంగా విమర్శించారు. కర్నూలు నగరంలోని 2వ వార్డు, మూడవ వార్డులో సమస్యలతో ప్రజానీకం సతమతమవుతున్నారని పాలక మండలి గానీ, కార్పొరేషన్ కమిషనరు గానీ పట్టించుకోవడం లేదని ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని వారు ధ్వజమెత్తారు. నగరంలో ఉండే విధుల్లో ఎక్కడ చూసినా చెత్త చెదారంతో కంపుకొడుతున్నాయని వారు తెలియజేశారు. తగిన పారిశుద్ధ్య సిబ్బంది కొరత వల్ల అనేక వీధుల్లో మురుగుకాల్వలు నిండిపొర్లుతున్నాయని వారు అవేదన వ్యక్తం చేశారు. నగర కార్పొరేటర్ల ప్రజా సమస్యల పరిష్కారం కోసం దృష్టి కేంద్రికరించాలని వారు హితవు పలికారు. నగరంలో అభివృద్ధి పేరున అనేక చోట్ల నిధులు దుర్వినియోగం చేసి ప్రజలపై మోయలేని భారాలు వేస్తున్నారని విమర్శించారు. కర్నూలు నగర పాలక సంస్థలో జరుగుతున్న అభివృద్దిని చూసి ప్రజలు నువ్వేరాపోతున్నారని అవేదన చెందారు. చిన్నప్పుడు పిట్టలదొర అని ఉండేవాడని అతడు కొట్టాలను పీకి మిద్దెలను కడతాం మిద్దెలను పీకి కొట్టాలను వేస్తాం అనే టైపులో కర్నూలు నగర పాలక సంస్థ యొక్క అభివృద్ధి ఉందని మండిపడ్డారు.

## విద్యారంగ సమస్యలపై నిత్యం పోరాడుతున్న ఎబివిపి




**నందికొట్కూరు, జూలై 9, ప్రబాతవార్త:**

విద్యారంగ సమస్యలపై అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిరంతరం పోరాడుతుందని ఎబివిపి కళామంచ్ జిల్లా కన్వీనర్ నాగరాజు, ఎన్.ఎఫ్.డి.జిల్లా కన్వీనర్ భాను తెలిపారు. ఆదివారం స్తానిక విజయవాణి హైస్కూల్ నందు ఎబివిపి 75వ అవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతు ఎవిబిపి ఏర్పడిన నాటి నుంచి నేటి విద్యార్థులను జాతీయవాదం వైపు నడుపుతూ జ్ఞానశీల ఏకతలే సాధనాలుగా జాతీయతే ఊపిరిగా విద్యార్థి యువతను జాగృత చేస్తు నిరంతరం సమస్యలపై పోరాటం చేస్తున్న ఆర్గనైజేషన్ ఎబివిపి అన్నారు. 75 ఏళ్ళుగ విద్యారంగాలలోకి ప్రవేశించి దిశా దర్శనం చేస్తు మెడివిజన్ పేర వైద్య విద్యార్థులను టెక్నికల్ సెల్ పేర ఇంజనీరింగ్ విద్యార్థులను తింక్ ఇండియా పేర కేంద్రీయ విద్యా సంస్థల విద్యార్థులను, రాష్ట్రీయ కళా మంచ్ సేర విద్యార్థి కళాకారులను అనేక విద్యారంగాల్లో జాతీయ బావన కాంక్షను పెంచుతుందన్నారు. ఎబివిపి 45లక్షల సభ్యత్వం, ఏడు వేల స్థలాలకు పైగా పని కలిగి ఉండడం వలన ఎబివిపి ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, విద్యర్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.